# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

నిజం News
Voice of Truth
నిజం న్యూస్ ఛానల్లో వని చేయుటకు రిపోర్టర్లు కావలెను. 9848581888

సూర్యాపేట | గురువారం | 01-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:60 | పేజీలు: 4 | వెల: రూ.1/-







# కులగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

- కేంద్రం కుల గణన నిర్ణయంపై సీఎం రేవంత్ హర్షం
- ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు
- రాహుల్ గాంధీ విజన్ సాకారమైందన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశం అనుసరిస్తోందని వ్యాఖ్య
- స్వాగతించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ప్రభుత్వ విజయమని వ్యాఖ్య

**హైదరాబాద్,ఏప్రిల్30,(నిజం చెపుతాం)**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతోందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కుల గణన ఆవశ్యకతపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేసిందని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం ఢిల్లీ వేదికగా ఆందోళనలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. "తెలంగాణ చేసింది..దేశం అనుసరిస్తోంది" అనే విషయం మరోసారి స్పష్టమైందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# కులగణన సమానత్వానికి తొలి అడుగు

- కేంద్రం చేపట్టే కులగణనకు కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్న రాహుల్ గాంధీ
- ప్రక్రియకు నిర్దిష్ట కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్
- తెలంగాణ కుల సర్వే ఆదర్శమని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ



**దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కీలక ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్దిష్ట కాలపరిమితిని కేంద్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.**

న్యూఢీల్లీ,ఏప్రిల్30,(నిజం చెపుతాం) కులగణన చేపట్టాలనే ఆలోచన తమ పార్టీ దార్శనికతే అని, ఒత్తిడి కారణంగానే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సమానత్వాన్ని సాధించే దిశగా వేసే మొదటి అడుగు అని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది విజయవంతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అయితే దీని అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి అవసరమని నొక్కి చెప్పారు.

# గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న

- సామాజిక అభ్యుదయవాది బసవేశ్వరుని జయంతి నేడు
- సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కేసీఆర్ కితాబు
- ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్న కేసీఆర్
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్,ఏప్రిల్30,(నిజం చెపుతాం) కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక అభ్యుదయవాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు బసవేశ్వరుని జయంతి నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవను స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, వాటి కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన



గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న అని కేసీఆర్ కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ శాస్త్రీయ సూత్రాలపై ఆధారపడలేదు

- కాళేశ్వరం రుణాల కోసం తెలంగాణ ఏటా 16,000 కోట్ల రూపాయల వడ్డీని చెల్లిస్తోంది
- మూడు బ్యారేజీల నిర్మాణాత్మక పతనాన్ని ఎన్డీఎస్ఏ ధృవీకరించింది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నిజం చెపుతాం న్యూస్ పాలేరు , ఏప్రిల్ 30 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గ ప్రతినిధి)కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహిస్తుంది. ఇది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మానవ నిర్మిత అతిపెద్ద విపత్తు మరియు భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం వల్ల సంభవించిన అత్యంత ఖరీదైన ఇంజనీరింగ్ వైఫల్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ లోపభూయిష్ట ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న అధిక ధర రుణాలపై వడ్డీ, వాయిదాల కోసం తెలంగాణ ప్రస్తుతం ఏటా 16,000 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది.

# జిల్లాలో రూ.193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు...

- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



# సింహాచలం ఆలయం ఘటన అత్యంత బాధాకరం

- సింహాచలం ఆలయం వద్ద గోడ కూలి పలువురి మృతి
- ఈ వార్త తనను తీవ్రంగా బాధించిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



ఏప్రిల్30,(నిజం చెపుతాం) సింహాచలం ఆలయం వద్ద ఈ తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల తన విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద వార్త తనను తీవ్రంగా బాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు.



# పుల్వామా దాడి తర్వాత తొలిసారి మోదీ 'సూపర్ కేబినెట్' భేటీ..

**ఈ సమావేశం తర్వాతే పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్**

న్యూఢీల్లీ,ఏప్రిల్30,(నిజం చెపుతాం) కేబినెట్ కమిటీల్లో అత్యంత శక్తిమంతమైన, 'సూపర్ కేబినెట్'గా పిలిచే 'రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ' (సీసీపీఏ) నేడు సమావేశం కానుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన నేపథ్యంలో ప్రధాని నిన్న తన నివాసంలో అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో నేడు 'సూపర్ కేబినెట్' భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయ, ఆర్థిక, జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై సమీక్ష నిర్వహించడం, నిర్ణయాలు తీసుకోవడంలో సీసీపీఏ కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో పుల్వామా దాడి తర్వాత ఫిబ్రవరి 2019లో సూపర్ కేబినెట్ భేటీ అయింది. ఆ సందర్భంగా భద్రతా పరమైన అంశాలపై సమీక్షతోపాటు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చించారు. ఆ తర్వాత ఫిబ్రవరి 26, 2019న భారత వైమానిక దళం పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో తాజా భేటీలో తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. సీసీపీఏకు ప్రధాని మోదీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. అలాగే, నేడు జరగనున్న 'కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ' సమావేశానికి కూడా మోదీ అధ్యక్షత వహించనున్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఇది రెండో సీసీఎస్ సమావేశం కావడం గమనార్హం.

# విశాఖలో పాకిస్థానీ కుటుంబానికి భారీ ఊరట

- విశాఖలో ఉంటున్న పాకిస్థానీ కుటుంబం
- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమారుడు
- మరికొంత కాలం విశాఖలోనే ఉండేందుకు అనుమతి

ఏప్రిల్30,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో నివసిస్తున్న పాకిస్థానీ పౌరులు భారత్ ను విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల గడువు ముగిసిన వేళ, విశాఖపట్నంలోని ఒక పాకిస్థానీ కుటుంబానికి తాత్కాలికంగా ఊరట లభించింది. మానవతా దృక్పథంతో ఆ కుటుంబం మరికొంత కాలం నగరంలోనే ఉండేందుకు అధికారులు అనుమతించారు. వివరాల్లోకి వెళితే... కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాకిస్థానీ పౌరులు ఏప్రిల్ 29వ తేదీలోగా దేశం విడిచి వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో విశాఖలో నివసిస్తున్న ఓ కుటుంబం సోమవారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీని కలిసి తమ గోడు వెళ్లబోసుకుంది. తమ కుమారుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని, నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వారు సీపీకి వివరించారు. చికిత్స పూర్తవడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో తమను విశాఖపట్నంలోనే ఉండేందుకు అనుమతించాలని వారు కమిషనర్‌ను అభ్యర్థించారు.

# మేడే ను జయప్రదం చెయ్యండి...

**- డిండి మండలమునకు విచ్చేయుచున్న**
**- సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి.**
**- అమరజీ కామ్రేడ్ రామావత్ భీక్య లినాయక్ స్మారక స్తూపం ఆవిష్కరణ- సి పి ఐ డిండి మండల కార్యదర్శి కనకచారి**



డిండి ఏప్రిల్30 నిజంచెపుతాం :మేడే సందర్బంగా తేది 01.05.2025 రోజు సాయంత్రం డిండి మండలంలోని జాల్ తండా లో సిపిఐ సినియర్ కార్యకర్త అమరజీవి కామ్రేడ్ రామావత్ బీక్య నాయక్ గారి స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా సిపిఐ జాతీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి గారు,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి గారు,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ గారు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి గారు,జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ గారు, జిల్లా సమితి సభ్యులు హాజరువుతున్నారు.కావునా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుభంద సంఘాల నాయకులు, గ్రామ శాఖల కార్యదర్శులు హాజరుకాగలరని తెలిపారు.ం

# డిండి బస్టాండ్ ఆవరణలో అంబలి కేంద్రం ప్రారంభోత్సవం

డిండి ఏప్రిల్ 30 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రములో టి. ఎస్. ఆర్. టి. సి బస్టాండ్ ఆవరణలో స్మృర్ణ స్వస్థత ప్రార్థన మందిరం డిండి వారి పాస్టర్ ఈ.మణెమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి అంబలి కేంద్రమునులి డిండి టౌన్ బి. ఆర్. యస్ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పున్న లింగమయ్య, పీర్ మహమ్మద్, గుర్రం సురేష్, జంతుక రేణయ్య, పుణ్యమూర్తి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్30,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,కి దట్టి కట్టి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి స్వామి గౌడ్,రిపోర్టర్ సింగం కృష్ణ,అబ్బన గోని వంశీ యాదవ్,పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.





# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన జడ్పీహెచ్ఎస్ స్కూల్, మరియు కేజీబీవీ స్కూల్ విద్యార్థులు



జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు



కేజీబీవీ స్కూల్ విద్యార్థులు

అడవిదేవులపల్లి:ఏప్రిల్ 30(నిజం న్యూస్) 2024-25 సంవత్సర పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జెడ్పిహెచ్ఎస్ స్కూల్, మరియు కేజీబీవీ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో సత్తా చాటారు. 100% రిజల్ట్ తో విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ లో కూడా సాధించని విధంగా తమ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నుంచి ప్రథమ ర్యాంకు సాధించిన ముది మాణిక్యం గ్రామానికి చెందిన జల్లెడ శ్రీ ఈశ్వరి 553 మార్కులతో ప్రథమ ర్యాంక్ సాధించగా, ద్వితీయ ర్యాంకు అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన ఇరాపూరి సిద్ధార్థ 539 మార్కులు రాగా, తృతీయ ర్యాంకులో అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కట్ల చరణ్య 513 మార్కులతో సత్తా చాటారు. అలాగే కేజీబివి విద్యార్థులు కూడా కుర్ర మధు 600 మార్కులకు గాను 520 మార్కులతో ప్రథమ ర్యాంక్ సాధించగా, ద్వితీయ ర్యాంకులో పాతులోత్ సాయి ప్రియ 504, అలాగే తృతీయ ర్యాంకులో కొమిరిశెట్టి ప్రజ్వల 500 మార్కులతో సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ఎస్.ఎస్.ఎస్సీ ఫలితాలలో ఆలేరు మండలం 97.7 శాతం ఉత్తీర్ణత

ఆలేరు ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం నాడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆలేరు మండలం 97.7% ఉత్తీర్ణత సాధించింది.ఆలేరు మండలంలో మొత్తము 18 పాఠశాలకు గాను 14 పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాయి.100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు 5/8,ఎయిడెడ్ పాఠశాలలు- 01/01,రెసిడెన్షియల్ పాఠశాలలు- 3/3,ప్రైవేట్ పాఠశాలలు - 5/6,ఆలేరు మండలం టాపర్ ఏకశిలా హై స్కూల్ - మాలోతు అక్షిత580,ఆశ్రియ తబస్సుం 576,టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఆర్ పి ఆర్ పి ఆలేరు - చందన 570,ప్రభుత్వ / రెసిడెన్షియల్ పాఠశాలలో టాపర్,టి ఎమ్ ఆర్ ఈ ఐ ఎస్ మైనార్టీ ఆలేరు 562,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక - 545,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు- 542 100% ఉత్తీర్ణ సాధించిన ప్రభుత్వ పాఠశాలలు.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆలేరు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేట,జిల్లా పరిషత్ ఉన్నట పాఠశాల శ్రీనివాసపురం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరుఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల విద్యార్థులకు అలాగే 100% ఉత్తీర్ణ సాధించిన పాఠశాలలకు మండల విద్యాధికారి శ్రీమతి ఎర్ర లక్ష్మీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిండి బస్టాండ్ లో తాగు నీరు లేక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది

**- బస్టాండ్ లో చలివేంద్రము ఏర్పాటు చేయాలి - ప్రయాణికులు**









డిండి ఎప్రిల్ 30, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రమునందు గల బస్టాండ్ లో తాగు నీరు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు అని మండల ప్రజలు చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నట్లు వాపోతున్నారు ఎండాకాలం తీవ్రంగా ఎండలు కొట్టడం వల్ల తాగునీరు లేక, ప్రయాణికులు నీరు కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆర్టీసీ సిబ్బందికి ఎన్నిసార్లు. మొరపెట్టుకున్న పెట్టుకున్న ప్రయాణికుల దాహార్తి తీర్చే నాధుడే కరువయ్యాడని ఆర్టీసీ సిబ్బందిపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ఆర్టీసీకి సంవత్సరానికి లక్షలలో ఆదాయం వస్తున్న ప్రయాణికుల దాహార్తి తీర్చే వసరులను ఏర్పాటు చేయక పోవడం గమనార్హం. రోజుకు కొన్ని వందల మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తుంటారు. ఆర్టీసీకి ముఖ్య ఆదాయం ప్రయాణికులే అయినా వారి బాధలు గోసలను పట్టించుకోకుండా ఏమి ఎరగనట్లు ఉండడం అసలు ఆర్టీసీ వ్యవస్థ ఏం చేస్తుందని, అధికారులు ముద్దు నిద్రపోతున్నారా అని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులనుప్రశ్నిస్తున్నారు.బస్టాండ్ ఆవరణలో చెత్తాచెదారం చుట్టుపక్కల ఆవరణ లోపల డంపింగ్ యార్డ్ వలే తలపిస్తుంది ప్రయాణికులు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ లో ఉన్న సమస్యలన్నీటిని పరిష్కరించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. డిండి బస్టాండ్ ను ఆర్ టి సిఅచ్చంపేట డిపో అధికారులు పట్టించుకోవడం లేదని , ప్రభుత్వానికి డిండి బస్టాండ్ ఆదాయం కావాలి కానీ ప్రయాణికుల గోసలు , ఇబ్బందులు పట్టించుకోరా ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. డిండి బస్టాండ్ ను దేవరకొండ డిపో ఆర్టీసీ వారికి అప్పగించాలని వారైనా మా బాధలు గోసలు ఇబ్బందులు పట్టించుకుంటారు అని డిండి మండల మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది స్పందించి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారని మంచినీటి సౌకర్యం కల్పిస్తారని సంబంధిత అధికారులను కోరుతున్నారు.ం

# మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**-ఆధునికరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలి**
**-ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడుదల నిరుపేదలకే ప్రాధాన్యం**
**-అనరుల పేర్లను ఇష్టానుసారంగా జాబితాలో చేర్చవద్దు**
**-మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

మునుగోడు ఏప్రిల్ 30 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో అదనపు గదుల నిర్మాణం తో పాటు ఆధునీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తెల్లవారుజామున బ్రహ్మీ ముహూర్తంలో ఆధునికరించబడిన అధికారిక క్యాంపు కార్యాలయం లో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి గృహప్రవేశం చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు చర్చించడానికి, అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి మీటింగ్ హాల్, వ్యక్తిగత సిబ్బంది కి అదనపు గదుల నిర్మాణం, క్యాంపు కార్యాలయ ఆవరణలో సిసి పనుల నిర్మాణం తో పాటు శాసనసభ్యులు నివసించడానికి వీలుగా భవనాలను ఆధునికరించారు... ఆధునికరించిన అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన ఆధునికరించబడిన ఈ ఇల్లు మునుగోడు ప్రజల ఇల్లు అని, ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి మారుతుంటాయని అధికారం శాశ్వతం కాద ని మనం కూడా శాశ్వతం కాదని అన్నారు... కానీ ఆధునీకరించబడిన ఈ క్యాంపు కార్యాలయం శాశ్వతంగా ఉంటుందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు చర్చించడానికి ఇది ఒక వేదికగా మారుతుందని అన్నారు... ఈ ప్రాంతం బాగుంటేనే మనందరం బాగుంటామని పేద ప్రజల కు కావలసిన కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుని పై ఉందన్నారు ఇందిరమ్మ గృహాల మంజూరు అంశం నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాల మంజూరు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితిపై నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో నిజమైన లబ్ధిదారుల పేర్లు రావడం లేదని, ఆటో, ట్రాక్టర్, కారు నడుపుకుంటూ జీవనం కొనసాగించే పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కష్టమైందని మండలాల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు... మొదటి విడతగా అత్యంత నిరుపేదలైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తర్వాత విడతల వారీగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు... ఈ సందర్భంగా ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా తమ బంధువని స్నేహితుడని అనర్హుల పేర్లను ఇష్టానుసారంగా జాబితాలో చేర్చవద్దని విజ్ఞప్తి చేశారు...

# ఘనంగా ఎంపీడీవో పదవి విరమణ

**- ఉద్యోగులకు ఉద్యోగ పదవి విరమణ తప్పదు**
**- మునుగోడు ఎంపీడీవో టి. శాంతా కుమారి**





మునుగోడు ఏప్రిల్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని వివిధ శాఖలు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ పదవి విరమణ తప్పదని,ఎంపీడీవో శాంతా కుమారి అన్నారు. బుధవారంతో ఆమె ఉద్యోగం పదవి విరమణ చేశారు. గత 36 సంవత్సరాలు వివిధ శాఖలు విధులు నిర్వహించారు ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన ఉద్యోగ పదవి విరమణ తప్పదని తెలిపారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని. ఎంపీడీవో కార్యాలయంలో, ఆమెకు మండల పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే మండల పాత్రికేయులు సైతం శాంతా కుమారి ని సన్మానించారు. శాంతా కుమారి మండలంలో నాలుగు నెలల పాటు పనిచేసిన అంకితభావంతో పనిచేస్తూ డివిజన్ స్థాయి మెప్పు పొందారని మండల పాత్రికేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జెడ్ పి సీఈవో ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, మండలం పంచాయతీ అధికారి కే. స్వరూప రాణి, సూపరింటెండెంట్ ఎం. విజయ భాస్కర్, ఉప ముఖ్య కార్యనిర్వాన అధికారి బి. శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, ఈ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఈ. నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ల, ఎం జి ఎన్ ఆర్ ఈ జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 30:-సర్పవరం జంక్షన్ లో లయన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ దేగల రమేష్ మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా పేద మహిళలకు కుట్టు మిషన్లు, వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశామని అన్నారు. వేసవికాలంలో ఎండ తీవ్రత బారి నుండి కాపాడటం కోసం గొడుగులను అందజేస్తున్నామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అడబాల రత్న ప్రసాద్, పీ వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను సత్కరించి, అభినందించిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ. జి. బిందు మాధవ్, ఐపీస్.





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 30:- ఈరోజు ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ అధికారుల సమక్షంలో సత్కరించి, అభినందించారు. ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను వెంటనే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు . పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పోలీస్ యూనియన్ సభ్యులు, పదవీ విరమణ చేసిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారి వివరాలు.....

1)శ్రీ ఆర్. రామ్మోహన్, ఏఎస్ఐ, కాకినాడ %×% టౌన్ ట్రాఫిక్ పీస్. (1989 బ్యాచ్)

2) శ్రీ వై. వీరభద్రరావు ఏఎస్ఐ, సర్పవరం పీస్, కాకినాడ. (1989 బ్యాచ్)

3) శ్రీ బి. సత్యనారాయణ రాజు, హెచ్ సి -104, సీసీస్ పీస్ కాకినాడ.(1990 బ్యాచ్)

4) శ్రీ పి. జాన్ హెచ్జి- 193(1986బ్యాచ్)ఓఎన్జిసిరాజమహేంద్రవరం లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయడం జరిగింది.

# కేంద్ర లా %డ% జస్టిస్ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఏప్రిల్ 30 :- గౌరవ కేంద్ర చట్ట మరియు న్యాయ శాఖ (లా %డ%జస్టిస్) మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ ని నేడు ఢిల్లీలో కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్ట మరియు న్యాయ వ్యవస్థకు సంబంధించి అనేకకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించారు.ముఖ్యంగా కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు, న్యాయస్థానాల మౌలిక సదుపాయాల బలోపేతం, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల సంఖ్య పెంపు, న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, విపత్తు ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాల్లో నాయస్థానాలు నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా, రాష్ట్ర పోలీస్ శాఖ మరియు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం, కేసుల పరిష్కారంలో ఉండే ఆలస్యాలు, కోర్టుల ఆధునికీకరణ అవసరం వంటి అంశాలను కూడా మంత్రి దృష్టికి శ్రీ సానా సతీష్ బాబు తీసుకువచ్చారు

# శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ప్రతిష్ఠ





**-మహోత్సవంలోపాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:30చిలకలూరిపేట రూరల్ మండలం, ఈవూరివారిపాలెం గ్రామంలో శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం నందు జరుగుతున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, మద్దుమల రవి, గట్టినేని రమేష్, పుటిగంటి వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ళ పద్మ, గొట్టిపాటి బాబు, కేతినేని శ్రీహరి, నాగభైరు ఆంజనేయులు, కేతినేని శ్రీహరి ( కాటన్ ), ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు సాంబశివరావు, దూళిపాళ్ళ శ్రీనివాసరావు, నాగభైరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా కలెక్టర్ ను కలిసిన సివిల్స్ 94 ర్యాంకు విజేత..



కాకినాడ, ఏప్రిల్ 30 (నిజం ప్రతినిధి):యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ బుధవారం కాకినాడ కలెక్టరేట్ లోజిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ ఆయన సివిల్ సర్వీస్ విజేత స్నేహిత్ కు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్టా





**-మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న: శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్...**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 30చిలకలూరిపేట మండలం ఈవూరివారిపాలెం గ్రామం లో శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్...ఈ ప్రతిష్టా మహోత్సవంలో వారికి గ్రామ సర్పంచ్ పద్మావతి శ్రీనివాసరావు,నాగబైరు శ్రీనివాసరావు, ఈవూరి బ్రహ్మానందం, జరుగుల చిన్న సుబ్బారావు, ఈవూరి సోంబాబు,కేతినేని శ్రీధర్, నాగభైరు ఆంజనేయులు,దండా నాగేశ్వరరావు,దండా శ్రీరామ మూర్తి, రసూల్,జరుగుల వంశీ కృష్ణన్, జరుగుల రామకృష్ణ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జాలాది సుబ్బారావు, గడిపూడి దశరథ రామయ్య,తియ్యగూర నరేంద్ర రెడ్డి తదితరులున్నారు

# డ్వాక్రా మహిళలకు కోరినంత రుణం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- స్వయం ఉపాధి రుణాలే కాక, ఇంటినిర్మాణానికి చేయూత : ప్రత్తిపాటి**

**- బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్. కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభంలో ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 30శక్తియుక్తులే మహిళలకు మేలైన ఆభరణాలని, బంగారంపై ఎంతో మక్కువ చూపే స్త్రీలు... తమలో దాగిఉన్న పసిడిని మించిన ప్రతిభాపాటవాలకు పదును పెట్టి, నేర్చుకున్న విద్యల్లో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. కుటుంబాలను చక్కదిద్దడంలో నిష్ణాతులైన మహిళలు, తమకు నచ్చిన వృత్తుల్లో కూడా అంతకంటే మిన్నగా అందరూ మెచ్చేలా ఎదగాలని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలోని సుభానీ నగర్ లోని ముస్లిం కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్ర బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్లు సంయుక్తంగా మహిళలకోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మాజీమంత్రి బుధవారం ప్రారంభించారు. శిక్షణకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ఆయన, త్వరలోనే కూటమి ప్రభుత్వం డ్వాక్రామహిళల రుణాల లక్ష్యాన్ని పెంచనుందని, స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలనుకునే మహిళలకు విరివిగా రుణాలు అందించాలనే ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉపాధి మార్గాలే కాకుండా వ్యక్తిగత అవసరాలైన ఇళ్లనిర్మాణానికి కూడా రుణం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేవారికి వడ్డీలపై రాయితీలు ఇవ్వడంతో పాటు, మరలా కోరినంత రుణం అందించే ఏర్పాట్లు చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అటువంటి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, శిక్షకురాలు అనితా భాయి, మహిళ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ చైర్మన్ షేక్ రఫానీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 30 చిలకలూరిపేటలోని పురపాలక సంఘంలో బుధవారం ఛైర్మన్ షేక్. రఫానీ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. ముందుగా ఉగ్రదాడిలో మరణించిన వారి కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఏజెండాగా 37 అంశాలను పొందుపరిచారు. వైస్ ఛైర్మన్లు, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ శ్రీహరి బాబు, డీఈ రహీమ్, ఆరో సుబ్బారావు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# వృద్ధాశ్రమానికి 25 కేజీలా బియ్యం, అంగన్వాడి చిన్నపిల్లలకు కుర్చీలు పంపిణి.






తూర్పుగోదావరి జిల్లా ఏప్రియల్ 30 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలంకర్రి కుమారి జ్ఞాపకార్థం వారి భర్త శ్రీనివాస్ రెడ్డి కుమారులు అరవింద్ రెడ్డి,లత,శ్రీకాంత్ రెడ్డి సహకారంతోరైజింగ్ హ్యాండ్స్ ఫర్ హొప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శేషగిరిరావు పేట అంగన్వాడి లో ఉన్న చిన్న పిల్లలకు సౌకర్యార్థం 12 కుర్చీలు మరియు శ్రీ తెతలి రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్దల సౌకర్యార్థం 25 కేజీలా బియ్యం, రస్క్, బిస్కెట్స్, నిత్యవసర సరుకులు, పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, చేవలి శ్రీనివాస్, మరియు అంగన్వాడి సూపర్వైజర్ పడాల సంతోషి , సిబ్బంది, పి. కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని సభ విజయవంతం చేయడంతో పాటు రాజధాని నిర్మాణ ఆవశ్యకతను తెలియజేద్దాం.... పల్లం సరోజినీ జీవన్



బాపట్ల (నిజం చెపుతాం)రాజధాని పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు తరలివచ్చే డ్వాక్రా మహిళలకు, ప్రజలకు అధికారులు మంచినీరు భోజన వసతి,అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించార. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు, యువతకు, ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసిందని తెలిపారు,, సభకు వచ్చే మహిళల కోసం తాగునీరు, ఆహారం ఏర్పాట్లు, మెడికల్ పరంగా ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రధాని సభకు వచ్చే వారందరూ వారి కేటాయించిన ప్రాంతాల్లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, మన రాష్ట్ర అభివృద్ధి కొరకు, ప్రతి ఒక్కరూ మన గొంతుక ప్రధాని మోడీకి తెలిసే విధంగా రాజధాని నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, సభను విజయవంతం చేయాలని బాపట్ల పార్లమెంటు టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు

# కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ ఏర్పాటు

కాకినాడ, ఏప్రిల్ 30 (నిజం ప్రతినిధిజిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏకగవాక్ష విధానం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఏకగవాక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మద్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు, పీఎం విశ్వకర్మ యోజన, క్లస్టర్ డెవలప్మెంట్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టర్సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 196 దరఖాస్తులు అందగా, ఏకగవాక్ష విధానంలో ఆయా శాఖల ద్వారా 177 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, 2 రెండు దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామన్నారు. 17 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. చిన్న, మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 33 యూనిట్లకు సుమారుగా రూ.90 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా జిల్లాలో అర్హత కలిగిన క్లస్టర్ లు త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు.ప్రధానంగా సూక్ష్మ, చిన్న పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి పథకం (ఎంఎస్ఈసీడీపీ) కింద జిల్లాలో ప్రతిపాదించిన క్లస్టర్లు ప్రతిపాదనలను మే15 నాటికి సమర్పించాలన్నారు. ఏపీఐఐసీ ద్వారా పెద్దాపురం ఇండస్ట్రియల్ పార్కులో ఫ్లాట్టెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులో బ్లాక్ నిమిత్తం ఆసక్తి గల పారిశ్రామికవేత్తల నుంచి ప్రతిపాదనలను మే 5లోగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏపీఐఐసీ వద్ద భూములు తీసుకున్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తమ పరిశ్రమల స్థాపనకు గడువు పొడిగిస్తూ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరుగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.



సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, ఏడీ ఎస్.విజయ్ కుమార్, రవాణా శాఖా అధికారి జివి.శివారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, సాంఘిక శాఖ ఇన్చార్జి డీడీ జి. శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక, ఫ్యాక్టరీస్ ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది సూరేశ్, విజయ్ కుమార్, సందీప్, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అస్థికల నిల్వకు ప్రత్యేక లాకర్లు ఏర్పాటు



మచిలీపట్నం, ఏప్రిల్ 30, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.

మచిలీపట్నం బైపాస్ రోడ్డు లోని స్వర్గ పురిలో అస్థికలను నిల్వ చేయటానికి నూతనంగా నిర్మించిన గదిని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర భక్త హైందవ సాంప్రదాయ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు దొరడ్ల హేమ ప్రకాష్ మాట్లాడుతూ స్వర్గ పురిలో దహన సంస్కారాలు నిర్వహించుకున్న వారు తమ వారి అస్థికలను దాచిపెట్టడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా స్వర్గ పూరీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. కానీ కార్యక్రమాలు అనంతరం తమ వారి అస్థికలను పుణ్య క్షేత్రములలోనూ,పుణ్య నదులలో నిమజ్జనం చేయటానికి ఎక్కువమంది ఇష్టపడతారని చెప్పారు. వాటిని నిల్వ చేయటానికి సరైన వసతులు లేకపోవటంతో వచ్చిన వారు కొన్ని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అస్థికలను దాచటానికి నూతనంగా లాకర్లను ఏర్పాటు చేశామని,వాటిని భద్రంగా ఉంచటానికి గాను అందుకు నూతన గది నిర్మాణం చేశామని వివరించారు. ఇకనుండి ఇక్కడకు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు వుండవని తెలిపారు. గది నిర్మాణానికి పూర్తి సహకారం అందించిన దాత దేవన బోయిన రామకృష్ణా రావు ను ఈ సందర్భంగా సంస్థ తరుపున దోరడ్ల హేమ ప్రకాష్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సస్థ సభ్యులు తమ్మన శ్యామ్,జి.మెహర్ ప్రకాష్,పి.శరత్ కుమార్, ఎ.రామకృష్ణ బాబురావు, కే.అచ్యుత రామయ్య,వి.శ్రీనివాస్,దుర్గా ప్రసాద్,ఏం.శ్రీను,నాంచారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పున:నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 30: –సీఎం చంద్రబాబు చాలా దూరదృష్టి గల వ్యక్తిని అతనికి ప్రత్యేకమైన ఒక ప్రణాళిక ఉందని అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతికి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి ఎంతో మందికి ఉపాధి కలిగిందని చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పహాల్గాం మృతులకు నివాళులర్పించగా తర్వాత సింహాచలంల భక్తులు మృతి చెందడంపై సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం ఎక్కించేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు అడుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2,700 మిలియన్ల డాలర్ల విలువైన విపణిలోనుంచి పెట్టుబడులకోసం కృషి చేస్తోందని చెప్పారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు 48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రాథమికంగా, మొదటి దశలో 15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల ఫండ్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన బిల్డింగ్ టెండర్లను గృహాల పథకానికి మారుస్తూ మళ్ళీ కట్టించేందుకు 44వేల కోట్లు మంజూరు చేశారన్నారు. మొత్తం 15 వేల 400 కోట్లతో నిర్మాణానికి ప్రణాళిక, నివాస సముదాయాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ రాజధాని అమరావతి ప్రణాళిక 175 నివాస పథకాలతో యువత, ఉపాధికి దోహదం చేస్తుందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి 175 నివాస పథకాల్లో మొదటి దశ ప్రారంభం అయిందన్నారు. అభివృద్ధిలో భాగంగా, రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం




హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. మూడు రాజధానులు, వరదలు వస్తే మునిగిపోతుందంటూ జగన్ చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచి వాలయంలో కూర్చుని తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు.

# వంగవీటి రంగా విగ్రహం ధ్వంసం



పిఠాపురం కాంసెన్సీ యు కొత్తపల్లి మండలం( నిజం చెబుతాం) రిపోర్టర్ ఏప్రిల్ 30యు కొత్తపల్లి మండలం చెరువుగట్టు మీద ఉన్న వంగవీటి రంగా విగ్రహం మంగళవారం నాడు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు బుధవారం తెల్లవారుజామున కాపు సంఘాల నాయకులు విగ్రహ వద్దకు వచ్చి ఆందోళన చేశారు సంఘటన జరిగిన 24 గంటల్లోపు నిందితులు ఎవరో పట్టుకుని శిక్షించాలని ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే మండలం మొత్తం సంఘాల నాయకులు రంగా అభిమానులు కలుపుకొని కాపులు మొత్తం పెద్ద ఎత్తున ఉద్యమ ర్యాలీతో పోలీస్ స్టేషన్ బయట ధర్నాకు దిగుతానని సంఘాల పెద్దలు ఆరోపించారు వెంటనే పోలీసులు విషయాలు తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చి జరిగిందాని పరిశీలించి నిందితుడు త్వరలోనే పట్టుకొని అదుపులో తీసుకుంటామని ఎస్ఐ వెంకటేష్ చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు

# పోలీసు శాఖకు అమూల్య సేవలు...

**- పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం".**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, (నిజం న్యూస్)మహబూబాబాద్జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు ప్రజలకు భద్రత కల్పిస్తూ, ప్రజాసేవకు అంకితంగా పనిచేసిన వారి సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమంనిర్వహించబడింది.

పదావీవిరమణ పొందిన వారి వివరాలు

1) భూక్యా కిషన్, ఏఎస్ఐ–1962, జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు,

2) సోమా కుమారస్వామి ఏఎస్ఐ –881,కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు.

3) స్వర్ణపాక పాపయ్య, హెచ్ సి 1575, గంగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.

4) మహమ్మద్ అహ్మద్, ఏఎస్ఐ 848, డి సి ఆర్ డి లో విధులు నిర్వహిస్తున్నారు. 5) పెద్దిరెడ్డి రమేష్, ఏ ఎస్ ఐ –875, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పదవీ విరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీసు శాఖకు అంకితం చేశారు. వారి కృషి, నిబద్ధత, సేవాభావం శాశ్వతంగాగుర్తించబడతాయి. వారు నూతన అధికారులకు ప్రేరణగా నిలిచారు. పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, సుఖంగా జీవించాలని, కుటుంబంతో ఆనందంగా కాలాన్ని గడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం," అని అన్నారు. సన్మానితులుగా పాల్గొన్న పదవీ విరమణ పొందిన అధికారులు తమ అనుభవాలను పంచుకుంటూ, పోలీస్ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. వారు సేవ చేసిన సంవత్సరాలను గర్వంగా భావిస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి లు తిరుపతిరావు, గంద్రతి మోహన్, విజయ్ ప్రతాప్, సీఐలు నరేందర్, సరవయ్య, సత్యనారాయణ, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్ ఇతర సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారంతా పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మే డే" ను జయప్రదం చేయండి

**- మే డే" ను జయప్రదం చేయండి.ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.**
**- ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు ఉండాలి.**
**- ఎం సి పి ఐ(యు) పార్టీ డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్.**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 30(నిజం న్యూస్) ప్రపంచవ్యాప్తంగా రేపు140వ "మే డే "దినోత్సవాన్ని ప్రపంచంలోని కార్మిక, శ్రామిక జీవులు అత్యంత ఉత్సాహకరమైన వాతావరణంలో మేడే దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారని, ఈ మేడే దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఎర్రజెండాలను ఎగురవేసి డివిజన్లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నర్సంపేట లోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ.... 1886లో యునైటెడ్ స్టేట్స్ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, రోజుకు 8 గంటల పని విధానాన్ని సాధించుకొనుటకు చికాగో నగరంలోని హే మార్కెట్ లో జరిగిన నిరసన కార్యక్రమం పై జరిపిన కాల్పులలో అమరులైన శ్రామిక వర్గపు రక్తపు మడుగులోంచి మొలకెత్తిన జెండానే ఎర్ర జెండా అని, ఆ విధంగా అంకురించిన జెండా పెట్టుబడి దారి వ్యవస్థను కూల్చడానికి శ్రామిక వర్గానికి ఆయుధంగా ఎదిగిందని అన్నారు. చికాగో మృత వీరులకు నివాళి అర్పిస్తూ, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా శ్రామిక లోకాన్ని ఐక్యం చేయడానికి, ప్రకృతి సంపదపై ప్రజలకు సమాన హక్కులు దక్కేవరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎం.డి. మాశుక్, సదానందం, అల్లి సాహెబ్, పేర బోయిన ఐలోని, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రాంతమైన ఛత్తిస్ ఘాడ్ అడవుల్లో దాగివున్న ఖనిజ సంపదను దోచుకోవడమేనా కగారు ఆపరేషన్

**- దాట్ల నాగేశ్వరరావు జాతీయ అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఏప్రిల్ 30(నిజం న్యూస్) కొత్తగూడ మండల కేంద్ర పరిధిలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి అధ్యక్షతన ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు మరియు జిల్లా గౌరవాధ్యక్షులు పెండేకట్ల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఈక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతమైన ఛతీష్ ఘాడ్ అడవుల్లో దాగివున్న ఖనిజా సంపదను దోచుకోవటమేనా కగార్ ఆపరేషన్ ఈ దేశం ప్రపంచ దేశాలకు దారా దత్త చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కగారు అనే ఆపరేషన్ సృష్టించుకుని 2026 మార్చి 31 లోపు దేశంలో నక్సలైట్లు మావోల పేరుతో ఆదివాసుల ను మనశ్శాంతి లేకుండా అక్కడ ఉన్న ఖనిజ సంపదను దోచుకొనడం కోసం బడ కార్పొరేషన్ల కోసం నక్సలైట్ల పేరుతో అమాయకులైన ఆదివాసులను ఇబ్బందులకు గురిచేస్తూ మధ్య భారత దేశంలో ఐదవ షెడ్యూల్ ఛతీష్ ఘాడ్ ఈశాన్య ప్రాంతమైన ఆరవ షెడ్యూల్ మణిపూర్ ఇదే తరహాలోని ఛతీష్ ఘాడ్ భారత రాజ్యాంగ చట్టాలను భంగం కల్పిస్తూ గత కాలంలో ఆదివాసులను ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తూ చట్టాలను హక్కు లను కాపాడుకొని లబ్ధి పొందినారు. ఇప్పుడు మతాల పేరుతో ఆదివాసి ప్రాంతాల ఖనిజ సంపద కోసం కార్పొరేట్ల చేతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను అగౌరపరుస్తూ ఆదివాసుల ను నిలువ నీడ లేకుండా



చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కర్రెగుట్ట కగారు ఆపరేషన్ను విరమించుకొని ఆదివాసి ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో పెండకట్ల లక్ష్మీనరసు, పూనే0 వినయ్ ఈక రాజు వట్టం కౌశిక్ తాటి కృష్ణ సిద్దబోయిన సారంగపాణి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రబీ ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రాధాన్యత ఇస్తుంది...






**- ఉత్తంకుమార్ రెడ్డి, పౌర సరఫరాలు. నీటిపారుదల, ఆహార శాఖ మంత్రి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30,( నిజం న్యూస్).రబీ ధాన్యం సేకరణ పై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్రపౌరసరఫరాలు ,నీటిపారుదలఆహార శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రబీ ధాన్యం సేకరణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న, ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటని తెలిపారు. రానున్న 15, 20 రోజులు జిల్లా కలెక్టర్లు ,పౌరసరఫరాల, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిలోనే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతుఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ,ఆకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎన్ పి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతున్నాయన్న సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడంలేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నదని, మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని ఆయన ఆదేశించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని జావుగానిర్వహించాలన్నారఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి,జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, డిఏఓ విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ ఏడి వెంకటేశ్వర్లు, తదితరులు.

# తొర్రూరు పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు..



**- మినీ ట్యాంక్ బండ పెద్ద చెరువు నిర్మాణ పనులు ప్రారంభం**
**- పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు ఏప్రిల్ 30(నిజం చెప్పుతాం)ఎన్నో సంవత్సరాలుగా తొర్రూరు పట్టణ ప్రజలు ఆశించిన పెద్ద చెరువు కట్ట అభివృద్ధి కల ఈరోజు సాకారమైంది. ప్రజల ఈ దీర్ఘకాల కోరికను నెరవేర్చడానికి పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముందుకొచ్చారు.ఈరోజు, తొర్రూరు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద చెరువు కట్ట నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ మహిళా నాయకురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారుతొర్రూరు మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు. తరువాత, జేసీబీ యంత్రం ఎక్కి స్వయంగా స్టీరింగ్ తిప్పి నిర్మాణ పనులను ప్రారంభించడం విశేషం.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తొర్రూరు పట్టణానికి ఇది ఒక చారిత్రక రోజు. మా ప్రజల దీర్ఘకాల వాంఛను నెరవేర్చడం నా వ్యక్తిగత గర్వంగా భావిస్తున్నాను. ఈ చెరువు కట్ట నిర్మాణం పూర్తి అయితే పట్టణానికి వరదల సమస్య తొలగిపోవడమే కాక, భూగర్భ జలాల స్థాయి పెరగడం, పర్యావరణం రక్షించబడడం, అలాగే అందమైన సుందర ప్రాంతంగా మారడం జరుగుతుంది. మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతోంది. ప్రతి సమస్యపై దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు నిబద్ధతతో కొనసాగిస్తున్నాం. తొర్రూరు పట్టణ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుంది. మీ అందరి మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చేందుకు నేను ప్రతిజ్ఞాబద్ధురాలిని.అంతేకాక, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. చెరువు కట్ట నిర్మాణం పూర్తయ్యాక తొర్రూరు పట్టణం అందానికి కొత్త ఒరవడి చేరనుందిఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మున్సిపల్ అధికారులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు, ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా. డీఈవో జి పాణిని.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వంవిడుదలచేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం మార్చి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా నుండి 3134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3060 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97.64% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం అభినందనీయం అని వారు అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 3.19% అధికం. జిల్లాలో 1608 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 1560 మంది బాలురు ఉత్తీర్ణతతో 97.01శాతం ఉత్తీర్ణత సాధించగా, 1526 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 1500 మంది బాలికల ఉత్తీర్ణతతో 98.30% ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానంలో ఉండగా ఈ విద్యా సంవత్సరం ములుగు జిల్లా ఎనిమిదో స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని హర్షం వ్యక్తం చేస్తూనే, ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి డీసీఈబి కార్యదర్శి, ఏసిజిఈ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు మరియుప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను వారు అభినందించడం జరిగిందిఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో పాటుగా డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ అప్పని జయదేవ్ మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ ఫెయిల్ అయినటువంటి ద్యార్థులునిరుత్సాహపడకుండా జూన్ మూడవ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబడతాయని దానికి మే 16వ తేదీలోగా ఫీజు చెల్లించాలని విద్యార్థులను మరియుప్రధానోపాధ్యాయులను కోరారు. ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు రీ వెరిఫికేషన్ మరియు రీ కౌంటింగ్ కోసం అప్లై చేసినప్పటికీ వాటిపై ఆధారపడకుండా విధిగా సప్లమెంటరీ ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం అవ్వాలని అన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన రామన్నగూడెం జెడ్పీఎస్ఎస్ విద్యార్థినిలు...

**- మండల ప్రధమ,ద్వితీయ స్థానాల్లో ప్రతిభ.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పది పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు, కార్పొరేట్ పాఠశాలాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి మండల టపర్లు గా నిలిచారు. ఏటూరునాగారం మండలం లో మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు 407,ఉత్తీర్నత సాధించిన వారు 387, ఫెయిల్ అయిన వారు 20, మండల్ టాప్ 1.గార రక్షితలి 571/600, జిపిఏ10/10, మండల్ టాపర్ జెడ్ పి ఎస్ ఎస్ రామన్నగూడెం ,మండల ద్వితీయ 2. ఇర్సవడ్ల. శరణ్య 559/600, రెండవ స్థానం , తృతీయ స్థానంలో 3.రామ. హార్శిత్ 559/600 జెడ్ పి ఎస్ ఎస్, రెండవ స్థానం ఇద్దరు. మండల్ టాపర్ రావడం పట్ల పాఠశాల హెడ్ మాస్టర్స్, మరియు మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ. మల్లయ్య హర్షం వ్యక్తం చేసారు. మొత్తం గా మండలం లో 95.08 శాతంగా ఉత్తీర్ణత



సాధించారు.మండల టాపర్లను పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు,అధికారులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల...

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలుచేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారంనడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవా లని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ జిల్లా గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30,( నిజం న్యూస్). మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఎస్ ఎస్ రెండవ బ్యాచ్ తోనే ఈరోజు వెలబడిన పదవ తరగతి ఫలితాల్లో గీతాంజలి విద్యార్థిని విద్యార్థులు చరిత్ర సృష్టించారు.జిల్లాలో అత్యధికమైన మార్కులతో నెంబర్ వన్ స్థాయిలో నిలిచారు.600 మార్కులకు గాను 550 పైగా 8 మంది 530 పైగా 6 గురు 500 పైగా 10 మంది సాధించారు.వీరిలో కే.ఇందు584/600(2510105352) ఎస్ తన్వై శ్రీ సాయి 573/600 (2510105414). పి శ్రీ వెన్నెల - 563/600(2510105334) ఎన్ వాచల్య శ్రీలక్ష్మి 562/600(2510105482) మార్కులతో ముందంజలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె . రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంఎన్ రావు , వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక శేఖర్ టీచర్స్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.



# క్రీడల సమ్మర్ క్యాంప్ -2025...

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లిజిల్లా క్రీడల అధికారి తుల రవి ఆదేశంతో ఏటూర్ నాగారం క్రీడా ప్రాంగణంలో హ్యాండ్ బాల్, ఫిట్నెస్ పై 14 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు సమ్మర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడా సమ్మర్ క్యాంప్ 2025 మే 01 నుండి జూన్ 06 వరకు నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంపులో పాల్గొన్న చిన్నారులకు జిల్లా కలెక్టర్ మరియు క్రీడల అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది ఆసక్తిగల తల్లిదండ్రులు మీ చిన్నారులను సమ్మర్ క్యాంప్ లోపాల్గొనాలనుకున్నవారు.కోచ్ పర్వతాల కుమారస్వామి సంప్రదించండి 9666485815.

# విశ్వకర్మ బసవేశ్వరుడు ఆదర్శప్రాయుడు...

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చిందిన బసవేశ్వరుడు మానవులంతా ఒక్కటే అని కుల మతాలు లేవని ప్రగాఢంగా నమ్మి ప్రజలను అవగాహన కల్పించారని తెలియజేశారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, సమానత్వం, శోషలిజం వంటి సిద్ధాంతాలను ప్రచారం చేసి ప్రజలకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ బసవేశ్వరుడు శ్రమకు మించిన సౌందర్యం లేదని, ఏ పని చేసిన నిష్టతో అంకిత భావంతో పనిచేయాలని బోధించిన బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.సి.డి.బి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ,ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు..






**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రైతులకు ఇబ్బందులు లేకుండా నిబంధనలకు అనుగుణంగా తేమ వచ్చిన వెంటనే వరి ధాన్యం తూకం చేయించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. ట్రాన్స్పోర్ట్, గన్ని బ్యాగులు తదితర సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాల పై ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ నుండి రిపోర్టు తీసుకొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తె ఈసారి యాసంగిలో 3.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు.జిల్లాలో 179 రైస్ మిల్లులు ఉన్నప్పటికినీ గత సీజన్లలో మిల్లులు సకాలంలో సి.యం.ఆర్ ఇవ్వనందున వందకు పైగా మిల్లులను బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగిందన్నారు. ఉన్న మిల్లులకు మిల్లింగ్ స్థాయికి మించి కేటాయించినప్పటికి ఇంకా చాలా వడ్లు మిల్లులకు కేటాయించవలసిన అవసరం ఉందని అందువల్ల పక్క జిల్లాల మిల్లులకు ధాన్యం కేటాయించే విధంగా అనుమతి ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్. చౌహాన్ బ్లాక్ లిస్ట్ లో పెట్టిన మిల్లు యజమానులతో మాట్లాడి డిఫాల్ట్ అయిన మిల్లర్ల నుండి పరిహారం వసూలు చేసి బ్యాంక్ గ్యారంటీ తీసుకొని వడ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ధాన్యం నుండి తరుగు తీయవద్దని ఎక్కడైనా తరుగు తీస్తున్నట్లయితే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై డి.ఎం జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**- రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల సమస్యను పరిష్కరించాలి**



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో దింపేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నార ని లారీల సమస్యను, గోదాముల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు సూచించారు.కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా డి సి సి బిఅధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారులు, పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామంలో గ్రామదేవత పెద్దమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు, ఓటములు సహజమని యువకులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మణిగిల్ల మాజీ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, వెంకటయ్య, వెంకటేష్, నరసింహారెడ్డి, క్రీడాకారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఎస్ రామకృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన రాచాల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)బుదవారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సుదీర్ఘకాలం విశేష సేవలందించిన రామకృష్ణారావుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామని, తనకున్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ

**- పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి సేవలకు అభినందన**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాంబుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఏ,ఆర్ ఎస్సైగా. 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఏ,ఆర్ ఎస్సై, ఎం, హేమాజీ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారుపదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్సూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏ ఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, రిజర్వేషన్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డాక్టర్ మహర్షి ఆత్మహత్య



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)షాద్ నగర్ డెంటల్ వైద్యుడు, జర్నలిస్ట్ డాక్టర్ కోమ్ము వెంకన్న బాబు చిన్న కుమారుడు డెంటల్ సర్జన్ డాక్టర్ మహర్షి బుధవారం ఆత్మహత్య చేసుకున్నారు. డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మూడవ కుమారుడైన డాక్టర్ మహర్షి బేగంపేటలోని ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలు ఇతర అంశాల విషయంలో డాక్టర్ మహర్షి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. డాక్టర్ మహర్షి భార్య రజిత కూడా వైద్యురాలే. వారిద్దరిది ప్రేమ వివాహం. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇటీవల సొంత ఆసుపత్రి పెట్టుకోవాలన్న నిశ్చయంతో కొంత ప్రయత్నం చేసి మానసికంగా బాధపడినట్టు తెలుస్తుంది. ఈ విషయమై డాక్టర్ కొమ్ము వెంకన్న బాబును పలకరించగా ఆయన కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. డాక్టర్ మహర్షి అంత్యక్రియలు వెంకన్న బాబు స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా కే సముద్రంలో జరుగుతాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రులు డాక్టర్ వెంకన్న బాబును పరామర్శిస్తున్నారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని ఆయనను ఓదార్చుతున్నారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు కెపి, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం తదితరులు ఈ సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..

# జిల్లాలో రూ.193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు...





**- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (నిజం చెపుతాం)బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. =మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఎదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంఖుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేద్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ కోసం రూ.1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్




ఇల్లంతకుంట ఏప్రిల్ 30(నిజం చెపుతాం ) ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం బలగాలు మావోయిస్టులపై అత్యాకాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్ గడ్ చుట్టుపక్కల ప్రాంతంల్లో బలగాలను మోహరించి మావోయిస్టు పార్టీని అంతం చేయాలని కేంద్రం ప్రకటించిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చివరి మావోయిస్టును చంపే దాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామికమని ఆయన అన్నారు. సైన్యం తమ సొంత ఆస్తిగా హెూం శాఖ మంత్రి మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులు శాంతి చర్చలకు పిలవాలని కోరుతుంటే వారిని గౌరవించి పిలవకుండా తుదిముట్టించే దాకా వదులబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కాగా కగార్ పేరుతో ఛత్తీస్ గడ్ అడవుల్లోని ఆదివాసులను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు ,పోలీస్ బలగాలకు మధ్య జరుగుతున్న యుద్ధంలా అది లేదని,బలగాలు అడవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడువుల నుంచి వెళ్లగొట్టేలా ఉందన్నారు. అక్కడ మానవ,ఆదివాసి, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని,ఛత్తీస్ గడ్ అటవీ ప్రాంతంలోని విలువైన స్వదేశీ ఖనిజ సంపాదను, విదేశీ కార్పొరేటర్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు స్పందించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అక్షయ తృతీయ పర్వదినం పురస్కరించుకొని 200 మందికి అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,ఏప్రిల్ 30, (నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1468 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించు కుని బుధవారం రోజున రాజన్న ఆలయం వద్ద 200 మంది పేదలకు, అన్నార్తులకు మరియూ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా 100 మందికి అన్నదాతగా హైదరాబాద్ వాస్తవ్యులు సంధ్య కుటుంబ సభ్యులు, 50మందికి అన్నదాత లుగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ పుట్టినరోజు సందర్భంగా వీరి అభిమానులు, అక్షయ తృతీయ సందర్భంగా దొంతుల లవణ్ కుమార్కాత్యాయని దంపతులు, యామ దేవరాజు సమత దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సేవాదృక్పదం ఉన్నవారు పాల్గొన్నారు.

# పొంగులేటి చేతులు మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి



బోనకల్ : ఏప్రిల్ 30. నిజం చెపుతాం: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును ఆయన బుధవారం తన చేతుల మీదుగా లబ్ధిదారులు. గోవిందపురం ఏ గ్రామానికి చెందిన మరీదు వెంకటేశ్వరరావు కి చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో వెంకటేశ్వర్లు కి అందజేశారు, లబ్ధిదారులు సీఎం రేవంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, టెలికం డైరెక్టరీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# న్యూ జేపీ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే



భద్రాచలం ఏప్రిల్ 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని చర్ల రోడ్ లో గల కేకే ఫంక్షన్ హాల్ దగ్గర శీలం నాగేశ్వరరావు అనే రాజుపేట యువకుని న్యూ జేపీ సూపర్ మార్కెట్ ను బుధవారంఉదయం 10 గంటలకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,రిబ్బన్ కటింగ్ చేసి అశేష జనాల మధ్యన ప్రారంభించడం జరిగింది... అనంతరం ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛమిచ్చి సాలువాతో ఘనంగా సత్కరించి రాముల వారి ప్రతిమను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి , భీమవరపు వెంకటరెడ్డి బంబోతుల రాజీవ్, శీలం నాగేశ్వరరావు, శీలం సత్యనారాయణ శీలం కృష్ణ, శీలం శ్రీను, దేగల శ్రీరామ్ మూర్తి, సజ్జ సింహాచలం సజ్జ శ్రీనివాసరావు, శీలం సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏఎస్సై ని ఘనంగా సన్మానం

**- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (నిజం. చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వర రావుని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావుని ఎస్పీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ,పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఫలితాలలో... రాహుల్ విజ్ఞాన్ ప్రభంజనం





చర్ల ఏప్రిల్ 30( నిజం న్యూస్) పదవ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రభంజనం సాటింది వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. హాజరైన విద్యార్థులు 59 మంది, ఉత్తీర్ణులైన విద్యార్థులు 59 మంది... కాగా మండలం లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల గా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది. బిట్రగుంట.లాస్యలహరి 564 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థానం పొందగా గోగినేని వెస్లీ 545 పొంది పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహ శ్రీ 543 తృతీయ స్థానం సాధించారు. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు.. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్ డాక్టర్ ప్రతిభ గారు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి శాస్త్రి గారు, కొసరాజు హరిచరణ్ గారు, ప్రిన్సిపల్ వర్మ రాజు గారు అభినందనలు తెలియజేశారు

# గురుదేవ్ ప్రభంజనం..



చర్ల ఏప్రిల్ 30 (నిజం న్యూస్ ) గురుదేవ్ విద్యాలయం పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సాటింది మండలం లో వంద శాతం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 53 మంది విద్యార్థులకు గాను 53 మంది ఉతీర్ణిత సాధించారు ఫస్ట్ క్లాస్ లో పాసవ్వడం అనేది అరుదైన ఘనత అనే చెప్పాలి. చిరంజీవి చెన్న.దేవి భవ్యశ్రీ 600 మార్కులకు గాను 557 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, చిరంజీవి కంచర్ల. అమృత 541 మార్కులతో ద్వితీయ స్థానంలో, చిరంజీవి కరుకు. ఉదయశ్రీ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12 మంది. 400కి పైగా మార్కులు సాధించిన వారు 39 మంది విద్యార్థులు. 360కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడంలో కృషి చేసిన పదవ తరగతి ఉపాధ్యాయులను, తమ అకుంఠిత దీక్షతో శ్రమించి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం తమ సహకారాన్ని, తోడ్పాటును అందించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం గారు, జి.శ్రీనివాస్ గారు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ప్రొటో కాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

**- మా ఆదివాసి ఎమ్మెల్యేకి ఇంత అవమానం జరగటానికి కారణం ఎవరు...?**

**- ఎమ్మెల్యే షాడో గా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నది ఎవరు.**



భద్రాచలం ఏప్రిల్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అశ్వరావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్మపేట మండలం పూసుకుంట/కట్టుకూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి. ఈ విషయంపై స్పందించిన ఆదివాసీ సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా. లేరనుకున్నారా. అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కోరుకొంటున్నారు సమర్ధించటంపై కూడా పలు విమర్శలు సమర్థవంతంగా లేవంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో ద్రౌపతి ముర్మ కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల (సుమారుగా 20 కిలో మీటర్లు) అభివృద్ధికి నోచుకో లేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతం లో నైపుణ్యం లేకుండా పోవాల్సి వచ్చింది ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచకుండా వచ్చి ఒక ప్రోగ్రాం బదులు వేరువేరు ప్రోగ్రాములు కావాలనే తప్పు దోవ పట్టించడంపై అనుమానాలు వర్షాం కురుస్తుంది కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు..ఎవరి స్వలాభం కోసం.. నిజంగా అధికారులే మరిచారా..లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా. ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి. ఈ విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని స్పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల తరఫునుంచి తీవ్రవ ఉద్దితం చేస్తామని ఆదివాసి సంఘం నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, వాసం వెంకటేశ్వ రావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ల దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడే వీరస్వామి, సోయాం వీరభద్రం, బండారు సూర్యనారాయణ, కత్రం స్వామి, వంక బాబురావు, స్వయం ముత్యాలు, తాటి శ్రీను, తాటి వెంకటేశ్వర్లు, జక్కం శ్రీను, గడ్డం వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల 10 తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం..

చర్ల ఏప్రిల్ 30 (నిజం న్యూస్ ) ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ప్రభంజనం చాటారు చర్ల మండలం మొత్తం 76 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలానికి చెందిన 195 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, వీరిలో 148 మంది గ్రేడ్ సాధించి విజయం డంకా మోగించారు 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాలను పరిశీలిస్తే:జడ్.పి.హెచ్.ఎస్ %-% 4 మంది హాజరవ్వగా 3 మంది ఉత్తీర్ణులై, 72% ఉత్తీర్ణత సాధించారు. జెడ్పి.హెచ్.ఎస్, శ్రీనివాసపురం %-% 39 మంది హాజరై 8 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఫలితంగా ఇది తక్కువ విజయ శాతంతో నిలిచింది. జెడ్పి.హెచ్.ఎస్, చిన్నమిడిశిలేరు %-% 10 మందిలో 9 మంది ఉత్తీర్ణులై, 90% విజయశాతం నమోదు చేశారు. జెడ్పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల, చర్ల %-% 14 మంది హాజరవ్వగా 12 మంది ఉత్తీర్ణులై 86% విజయశాతాన్ని సాధించారు. జెడ్పి.హెచ్.ఎస్, కుదునూరు %-% 8 మందిలో 6 మంది ఉత్తీర్ణులై, 75% విజయశాతాన్ని నమోదు చేశారు. ప్రభుత్వ పాఠశాల, చర్ల %-% 53 మంది హాజరై 39 మంది ఉత్తీర్ణులయ్యారు. 73% ఉత్తీర్ణత ఉంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) %-% 26 మంది హాజరై 19 మంది ఉత్తీర్ణులై, 73% విజయశాతం సాధించారు. అశ్రిత హైస్కూల్, ఉంజుపల్లి %-% 16 మందిలో 13 మంది ఉత్తీర్ణులై, 81% విజయశాతాన్ని నమోదు చేశారు. అశ్రిత హైస్కూల్, పెద్దమిడిసిలేరు %-% 22 మంది హాజరై 17 మంది ఉత్తీర్ణులై, 77% ఉత్తీర్ణత సాధించారు.

మండల టాపర్లుగా

1. కే. ఝాను %-% 562/600 మార్కులతో శ్రీనివాసపురం జెడ్పి హైస్కూల్ నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం.
2. పి. స్వరూప %-% 539/600 మార్కులతో చిన్నమిడిశిలేరు జెడ్పి హైస్కూల్ నుంచి రెండవ స్థానం.
3. ఎస్.డి. జహీర్ ఉన్నిష 528/600 మార్కులతో తేగడ జెడ్పి హైస్కూల్ నుండి మూడవ స్థానం లో నిలిచింది ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వివి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల. తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నా

## పదవ తరగతిలో 100% ఫలితాలతో శ్రీ కోమల ప్రభంజనం

**- డైరెక్టర్.పలివెల రవి కుమార్**

భద్రాచలం ఏప్రిల్ 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత14 సం. లుగా 10 వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తో జైత్రయాత్ర చేస్తూ ముందుకు వెళ్తున్న శ్రీ కోమల హై స్కూల్ బుధవారం వచ్చిన ఫలితాలలో అత్యధికం గా టీ.రామ్ విశాల్ 510 మార్కులు సాధించటం జరిగింది. అతి తక్కువ ఫీస్ తో ఉత్తమ విద్యను అందిస్తున్న ఘనత శ్రీ కోమల హై స్కూల్ కె సాధ్యం. ఈ విజయం లో సహకరించినమాఉపాధ్యాయులకు విద్యార్థులకు,తల్లితండ్రులకు ధన్యవాదములు.



## తెలంగాణ ఎస్ ఎస్ సి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయ దుందుభి

భద్రాచలం ఏప్రిల్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంతెలంగాణలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని విద్యార్థులు విజయ ఢంకా మోగించినారు భద్రాచలం మండలంలో అత్యధిక మార్కులు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు.లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన చింతం గీతిక 574/600,తిరువీధుల చంద్రిక 565/600,ఈర్ల రాజకుమార్ 552/600,సాధించి జిల్లాలోనే తమకు పోటీ లేదని నిరూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ రమేష్ బాబులు మాట్లాడుతూ గతవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరగని రీతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు 10 ఫలితాలలో కూడా అదే హావ కొనసాగించారని అన్నారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ ఫలితాలు సాధించడం ఒక లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకే సాధ్యమని వారు సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతోపాటు అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ అధునాతన పద్ధతిలో విద్యను బోధించడం విద్యార్థుల్లో సహజంగా ఉండే పరీక్ష భయాన్ని పోగొట్టేందుకు





ప్రత్యేక కౌన్సిలింగ్ లు ఇవ్వడంతో పాటు ప్రతి వారం పరీక్షలు నిర్వహించడంతో ఇంతటి అద్భుత ఫలితాలు సాధ్యమైనవని అన్నారు. విశాలమైన ఆహ్లాదకర వాతావరణం అనుభవం గల ఉపాధ్యాయులచే యాజమాన్య నిరంతర పరిరక్షణలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు అఖండ విజయాలతో దూసుకుపోతుందని అన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికనలను అందించగా ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకుడు ఎండి బషీర్,లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఫలితాలతో షైన్ హై స్కూల్ ప్రభంజనం

**- డైరెక్టర్. షేక్ పాషా**

బోనకల్ ఏప్రిల్ 30. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో రావినూతల షైన్ హై స్కూల్ 10 వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తో జైత్రయాత్ర చేస్తూ ముందుకు వెళ్తున్న షైన్ హైస్కూల్ బుధవారం వచ్చిన ఫలితాలలో అత్యధికం గా సాయి హర్షిని 600 కు గాను,568 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. అతి తక్కువ ఖర్చులతో ఉత్తమ విద్యను అందిస్తున్న ఘనత షైన్ హై స్కూల్ కె సాధ్యంమని. ఈ విజయం లో సహకరించిన మాఉపాధ్యాయులకు విద్యార్థులకు,తల్లితండ్రులకు ధన్యవాదములు. షైన్ హై స్కూల్ యాజమాన్యం తెలియపరిచారు,



## బాల్య వివాహరహిత అక్షయ తృతీయను జరుపుకుందాం







### బి ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మనదేశంలో అక్షయ తృతీయ రోజు గొప్ప శుభదినముగా భావిస్తాము ఆరోజున విలువైన ఆభరణాలను ఇంటికి తెచ్చుకోవడం శుభప్రదం అని విశ్వసిస్తాము అదే సందర్భంలో బాల్యవివాహాలు జరగకుండా మనమంతా ఐక్యంగా పోరాడాలని ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు పిలుపునిచ్చారుఏప్రిల్ 30 అక్షయ తృతీయ సందర్భంగా గత కొన్ని రోజులుగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యాపేట జిల్లాలో క్షేత్రస్థాయిలో హిందూ పూజారులు ముస్లిం ఖాజీలు మరియు క్రైస్తవ పాస్టర్లు ఫాదర్ లను భాగస్వాములను చేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం తీవ్రమైన చట్ట వ్యతిరేకమైన నేరమని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు ఈ అక్షయ తృతీయ నాడు ఖమ్మం జిల్లా అంతట బాల్యవివాహాలు జరగకుండా పిల్లల హక్కులు భంగం కలగకుండా పరిరక్షించడంలో తమ సంస్థ నిబద్ధతతో పనిచేస్తుందని మత గురువులందరూ కూడా మద్దతుగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారుఎయిట్ సంస్థ బాల్య వివాహ రహిత భారతదేశం కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ఉందని అది 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ సమాహారం అని పేర్కొన్నారుఖమ్మం జిల్లాలోని వివిధ మతాల పెద్దలు గురువులు బాల్య వివాహ రహిత భారత్ కోసం విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమాలు పాలుపంచుకుంటున్నారని సామాజిక బాధ్యతగా తమ వంతు మద్దతుని తెలియజేస్తున్నారని ఖమ్మం జిల్లాలో ఏ దేవాలయం, మసీదు, చర్చి ఇతర ప్రదేశాలలో బాల్యవివాహాలు జరగమని విశ్వసిస్తున్నామని తెలిపారు ఈ విధంగా జిల్లాలో చిట్టచివరి వ్యక్తి వరకు కూడా బాల్య వివాహ రహిత భారత్ నినాదాన్ని తీసుకువెళ్లి సామాజిక సమీకరణ ద్వారా 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారతదేశ అన్ని చూడడమే తమ లక్ష్యమని ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు గత రెండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా తమ నెట్వర్క్ ద్వారా రెండు లక్షలకు పైగా బాల్యవివాహాలను ఆపేమని ఐదు కోట్లకు పైగా ప్రజల భాగస్వామ్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా బాల్యవివాహాలను నిర్మూలించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇటీవల మార్గదర్శకాలు జారీ చేసిందని అందుకు అనుగుణంగానే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్ వ్యవస్థాపకులు భువన్ రిభు రాసిన పుస్తకం వెన్ చిల్డ్రెన్ హావ్ చిల్డ్రన్ అత్యధిక ప్రాచుర్యం పొందిందని సంతోషం వ్యక్తం చేశారు మత పెద్దల నుంచి వచ్చిన అపారమైన మద్దతుతో చాలా ఉత్సాహంగా ఉన్నామని బాల్య వివాహం అనే దారుణమైన నేరాన్ని అంతం చేయడంలో సంస్థ పోరాటం లో ఇది కీలకమైన ముందడుగు అని చట్టాలు ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడం వలన జరిగే నష్టంగా అభివర్ణించారుఈ ఉద్యమంలో ప్రభుత్వ అధికారులు మత పెద్దలు సమాజ సేవకులు భాగస్వాములైనందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సంవత్సరము బాల్య వివాహరహిత అక్షయ తృతీయ ను జరుపుకుంటారని విశ్వసిస్తున్నట్లుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోఎయిడ్ సంస్థ మణుగూరు మండల సి ఎస్ ఎం నాగుల జ్యోతి తోగూడెం గ్రామ పెద్దలు అభయ ఆంజనేయస్వామి ఆలయ పూజారి మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా అల్పాహార కార్యక్రమం

**- పట్టణ ప్రధాన కూడలిలో**

నేరేడుచర్ల ఏప్రిల్ 30 (నిజం చెపుతాంన్యూస్)వాసవిక్లబ్ వనిత క్లబ్ అధ్వర్యంలో అక్షయ తృతి సందర్భంగా చలివేంద్రం దగ్గర అల్పహారం 300 మందికిమజ్జిగ 1000 మందికి పోయటం జరిగినది దాతలు అల్పహారం రాచకొండ శ్రీనివాసరావు పావనికుక్కడపు కార్తిక్ ప్రవల్లికమజ్జిగదాతలులక్ష్మీ నరసింహస్వామి అరుణాగోళ్ల సుదాకరు సద్గుణా కావున పాల్గొన్న వారువాసవిక్లబ్ ప్రెసిడెంట్ అయిత సుమంతు హెల్త్ ఇన్చార్జి రాచకొండ శ్రీనివాసరావు జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్మాజి ప్రెసిడెంట్ వుటుకు రి నటరాజుగోళ్ల సుదాకర్ టి.ఎన్. స్వామి పెయిడిమరి వాసు చెరుకు రాము అనిల్ కట్టమురి మదు నిలారాంమూర్తి గరిణెవాసు



పాల్గొన్నారు

## శ్రీ విద్యా భారతి పాఠశాలలో 100% ఉత్తీర్ణత పట్ల సర్వత్ర హర్షం

**- 558 మార్కులతో.. జి పృధ్విరాజ్..**

తుంగతుర్తి ఏప్రిల్ 30 నిజం చెపుతాంశ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య తెలిపారు. మొత్తం పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందులో 558 మార్కులతో గోపగాని పృథ్వీరాజ్. జి తేజస్విని 532 మార్కులు కే ఐశ్వర్య 508 మార్కులు సాధించారని తెలిపారు ఈ మేరకు విద్యార్థులను ఉపాధ్యాయులు మంచి మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం



## సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్.

నేరేడుచర్ల, ఏప్రిల్ 30(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్లలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం రిటైర్డ్ ఉద్యోగులకు సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల లక్ష్మారెడ్డి, మంచు శ్రీరాముల జన్మదిన సందర్భంగా వారికి పూలమాలలు, శాలవాలతో సత్కరించారు. అనంతరం కాశ్మీర్ లోని పెహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బుద్ధారెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, చావా వీరభద్రరావు, –పోరెడ్డి శ్రీరాంరెడ్డి, శకికళ, జిలకర రామస్వామి, సైదిరెడ్డి, సీతారాములు, నరజాల కృష్ణారావు తదితరులు ఉన్నారు.



## రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేశ్ బాబు**

నేరేడుచర్ల, ఏప్రిల్ 30(నిజం చెపుతాం న్యూస్ ):రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందరిమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా పంపిణీ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చెపడుతామని బీఆర్ఎ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురుశ్ బాబు హెచ్చరించారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ కాకుండా లబ్ధిదారులు అనుకూలంగా ఇండ్లు నిర్మించుకునే సడలింపు ఇవ్వాలని కోరారు. అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన వారికి, నిరాశ్రయులైన వారికి, వికలాంగులకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇండ్లు కేటాయించామని ప్రకటించారని, పైలెట్ గ్రామాలకు పోను మిగిలిన ఇండ్లు ఏ గ్రామానికి ఎన్ని మంజూరు చేశారనే విషయాన్ని బహిర్గంగా ప్రకటించాలని కోరారు. ఇండ్లు, భూములు, ఉద్యోగాలు ఉన్న వారికే ఇండ్లు మంజూరు చేశారని అనర్హులకు మంజూరు



చేసిన లీస్టు వెల్లడిస్తే వారికి రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభవిజయవంతం చేయడానికి తరలివెళ్లిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, నాయకులు సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేత

**- బి.ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య**

నిజం చెపుతాం న్యూస్, బోదుల బండ. ఏప్రిల్ 30 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గ ప్రతినిధి )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన దామల రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో మాజీ సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డికి తెలపగా బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత్వం ఉండటం వలన వారి యొక్క కుటుంబానికి పాలేరు నియోజకవర్గం మాజీ గౌరవ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి చొరవతో ఈరోజు పార్టీ ఇన్సూరెన్స్ చెక్ ను మంద్రాజుపల్లి గ్రామంలో వారి యొక్క సతీమణి దామల వినీల కుటుంబ సభ్యులకు చెక్కును బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల సెక్రెటరీ యన్నబోయిన శ్రీను ఖమ్మం డీసీఎంస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, పిఎసిఎస్ నేలకొండపల్లి సొసైటీ



చైర్మన్ కోటి సైదారెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు ఖమ్మం జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరికంటి రేణుబాబు, బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు ( మాజీ ఎంపీటీసీ ) అనగాని నరసింహారావు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన బాలికల ఉన్నత పాఠశాల

హుజూర్ నగర్ ఏప్రిల్ నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పదవ తరగతి ఫలితాలలో మండలంలో ఒకటి(571/600) రెండు(558/600) మూడు (549/600)నాలుగు(535/600) ఐదు (534/600)వరుస ర్యాంకులను సాధించి మండలాల్లోనే ఉత్తమ విద్యాలయంగా పేరు సాధించినారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి విద్య అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు

# సత్తా చాటిన బాలికల ఉన్నత పాఠశాల

హుజూర్ నగర్ ఏప్రిల్ నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పదవ తరగతి ఫలితాలలో మండలంలో ఒకటి(571/600) రెండు(558/600) మూడు (549/600)నాలుగు(535/600) ఐదు (534/600)వరుస ర్యాంకులను సాధించి మండలాల్లోనే ఉత్తమ విద్యాలయంగా పేరు సాధించినారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి విద్య అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు




# జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం

**- నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి-**
**- జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ దినదినాభివృద్ధి సాధించాలి-**
**- మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు-**



కోదాడ, ఏప్రిల్ 30 (నిజం చెపుతాం) వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఏ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.వా

# హుజూర్ నగర్ మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థుల ఎస్ఎస్సి ఫలితాలలో అద్భుత విజయం సాధించారు

హుజూర్ నగర్ ఏప్రిల్ 30 నిజం చెప్పుతాం న్యూస్ 2024-2025 విద్యా సంవత్సరపు %ూాజ% పరీక్షల్లో తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల, హుజూర్నగర్ కు చెందిన విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఒక ప్రకటన విడుదల చేశారు




వారు పేర్కొన్నట్లుగా, ఈ విజయానికి వారి విద్యార్థుల యొక్క కృషి, అంకితభావం మరియు ఉపాధ్యాయుల యొక్క నిరంతర సహకారంకారణం. ముఖ్యంగా,పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు నమిత (567 మార్కులు)సాజిద (565 మార్కులు)సుమయ ఫాతిమా (564 మార్కులు), నందిని (562 మార్కులు) మరియు హుమేరా (555 మార్కులు) ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, 30 మందికి 500 మార్కులు పైగా 36 మందికి 400 కి పైగా, 5 మందికి 300 కి పైగా మార్కులు వచ్చినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూఈ సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలోలి మా విద్యార్థులు అద్భుతమైన విజయం సాధించడం మాకు గర్వకారణం. వారి అంకితభావం, పట్టుదల మరియు మా ఉపాధ్యాయుల యొక్క నిపుణమైన మార్గదర్శకత్వం ఈ ఘనతకు కారణం. ఈ విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ విజయం మా పాఠశాలకు ఒక మైలురాయిమరియు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి ఇది స్ఫూర్తినిస్తుందిఅని అన్నారు.ఈ విజయాన్ని పాఠశాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందని, రాబోయే సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించడానికి పాఠశాల కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ స్టాప్ వారు అభినందించారు

# పదవ తరగతి ఫలితాల్లో జయ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

కోదాడ,ఏప్రిల్ 30 (నిజం చెపుతాం) పదవ తరగతి ఫలితాల్లో కోదాడ జయ స్కూల్ ప్రభంజనం బుధవారం ప్రకటించిన ఫలితాలలో 98 విద్యార్థులలో 580 పైగా ముగ్గురు 570 ఆరుగురు, 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది,60 విద్యార్థులు ప్రతిభను కనపరిచారు పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 98 విద్యార్థులలో 98 మంది విద్యార్థులు పాసైనారు . వీరిలో కే. శరణ్య 586 ఫస్ట్ ర్యాంక్, శ్రీ హర్షవర్ధిని 583 సెకండ్ ర్యాంక్, ఏ వేద 580 మూడవ ర్యాంక్ సాధించారు. ప్రతి పని కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని మరియు సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్




జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి, జ్యోతి, జేల్లా, పద్మ ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.

# ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, రంగారెడ్డి జిల్లా ఆర్డిఓ.....ఆధ్వర్యంలో భూ భారతి చట్టం - 2025 అవగాహనా సదస్సు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు



అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ల కార్పొరేటర్లు, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ పహల్గామ్ హత్యాకాండ శేరింగంపల్లిలో శాంతి ర్యాలీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్లో నిరపరాధులైన పౌరులపై జరిగిన క్రూరమైన హత్యాకాండ, మన దేశ సార్వభౌమత్వంపై మరియు శాంతి స్ఫూర్తిపై దాడి. ఈ క్రూర తీవ్రవాద చర్యలు దేశం యొక్క మనస్సాక్షిని కుదిపాయి. హత్యకు గురైన వారి స్మృతికి ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. తీవ్రవాదాన్ని ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. లిలి"ఈ క్రూరమైన హత్యాకాండ భారతీయత్వానికి చర్య. ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యలు తీసుకొని, దేశ సురక్షితత్వాన్ని నిర్ధారించాలి. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, బాధిత కుటుంబాలకు



మనస్ఫూర్తిగా సానుభూతి తెలియజేస్తున్నాను.

## ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి..

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గ్లుమోహర్ ట్రాఫిక్ సిగ్నల్స్ నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీలు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో ఫౌండేషన్ సభ్యులు, యువత పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ




దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో మనకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసుకుంటూ ఒకసారి హిందువులంతా ఒకటైతే వాళ్ళ పరిస్థితి ఏంటో తెలుసుకోమని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం రఘు, మహేందర్ సింగ్, నేమదేవ్, సర్వేష్, ఏశ్వంత్, నిఖిల్, తరుణ్ గౌడ్,కార్తీక్, రఘు యాదవ్, రాకేష్, బన్నీ, సాయి చారీ, శ్రవణ్ తదితరులు పాలుగోన్నారు.

# అలిగేరి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం చందానగర్ డివిజన్, గంగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, అత్యంత ఆప్తులు అలిగేరి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి బిజెపి కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులు మరియు స్థానిక పెద్దలు తమ్ముళ్లు అందరితో కలిసి పాల్గొనడం జరిగింది. కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.




# పెట్రోల్ బంక్ ప్రాంభోత్సంకి విచ్చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు, స్థానిక కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు. ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారం లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో



బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ రాజ్ సాంచ్, మరియు టెరిటరీ కో ఆర్డినేటర్, కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పలువురు ప్రముఖులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన ఇర్విన్ విద్యార్థులు

మాడ్గుల ఏప్రిల్ 30( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ చెప్పారు.మండలంలో మూడు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆయన అన్నారు.మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో 452 మంది విద్యార్థులకు గాను 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు.ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాజమోని అశ్విని 565/600 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచారు. అదేవిధంగా అదే పాఠశాలకు చెందిన మారం సౌమ్యశ్రీ 560/600 మార్కులు సాధించి




మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా అదే పాఠశాలకు చెందిన పాలకూర్ల స్పందన559/600,సామల రమ్యశ్రీ 559/600 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచారు.సందర్భంగా మండలంలోని అత్యధిక మార్పులు సాధించిన ఇర్విన్ విద్యార్థులను వారిని ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు,అభినందనలు తెలిపారు.

# పది ఫలితాల పట్ల హర్షం..

మాడ్గుల ఏప్రిల్ 30 (నిజం చెపుతాం): పది ఫలితాల్లో మండలంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇర్విన్ విద్యర్థులు అత్యధిక మార్కులు సాధించడం పట్ల యువనాయకులు బొడ్డు శంకర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో చదివిన విద్యార్థులు



ప్రయివేట్ కు ధీటుగా ఫలితాలు సాధించడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు బొడ్డు శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## మత్తడి పోచమ్మ మందిరం పునర్ నిర్మాణానికి భూమి పూజ




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 30(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోబుధవారం స్వర్గీయ పీకేఆర్ స్వగృహం పక్కనా పురాతన మత్తడి పోచమ్మ గుడి పునర్నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్. కౌన్సిలర్ హన్మడ్లు. కాలనీ పెద్దలు.రాజు పాటిల్.రఘు. సంతోష్ రవి. రాజు. నారాయణ. నర్సింహా. బజా సాయిలు. నారాయణ. కృష్ణ .నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బోరంచ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 30(నిజం చెపుతాం)మనూర్ మండల పరిధిలోని బోరంచ నల్ల పోచమ్మ తల్లి పాలక మండలి ప్రమాణస్వీకారం లో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా పోచమ్మ తల్లి. దర్శనం చేసుకొని పూజ చేయడం జరిగింది. వేదపండితుల ఆశీస్సులతో అమ్మ వారికి అర్చన చెసి ఆశీస్సులు పొందిన్నారు.నూతన ఆలయ కమిటీ చేర్మెన్ గా బెల్లపురం మల్లయ్య గారికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నలుగురు పాలక మండలి సభ్యులు, చేర్మెన్ తో సహా ప్రమాణస్వీకారం ఆలయ ఈఓ బాస్వరాజ్ స్వామి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గారి పరివేక్షణలో వారి చేతుల మీదుగా ప్రమాణస్వీకరించి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు. బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.మున్నూర్ కిషన్ పీసీసీ సభ్యులు. దీగంబర్ మాజీ ఎంపీపీ.లోకేష్ రెడ్డి యూత్ నాయకులు దిగంబర్ రెడ్డి. బ్రహ్మానదా రెడ్డి ,రాజు మాజీ సర్పంచ్ లు.సంగన్న న్యాయవాది.సిద్ద రెడ్డి మాజీ ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు., ధనరాజ్ పాటిల్,సంజీవ రెడ్డి. శేఖర్ రెడ్డి. మతిన్. మల్లన్న. సంతోష్ రెడ్డి. రాములు. వెంకటేశం. నర్సిములు, విష్ణువర్ధన్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి.దీపక్ రెడ్డి.అఖిల్ రెడ్డి. బీరప్ప. ఆనంద్.పలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హై స్కూల్ నారాయణఖేడ్ లో 100% ఉత్తీర్ణత




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 30(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం రోజున మధ్యానం 2.15 నింష లకు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో నారాయణఖేడ్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు 100 % ఉత్తీర్ణత సాధించారు (140/140) (ఇంగ్లీష్ మీడియం,తెలుగు మీడియం)ప్రథమ - నీతు శ్రీహౌ576,ద్వితీయ- యోజన 563,తృతీయ-శ్రావణి 558,వరుణ్ తేజ్ 557, %ఎ% అర్చన,%ఖ% అక్షయ556,మధు, అక్షయ,ఇర్ఫాన్,550,10/10 సాధించినవారు 13 మంది500 మార్కులు పొందిన వారు 33 మందిహౌ450 పైగా మార్కులు పొందిన వారు 102 మంది విద్యార్థులు,విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన గేజిటేడ్ హెడ్ మాస్టర్ మన్మధ కిశోర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హిందూ సమాజంలో సాంఘిక అసమానతలు ఉండరాదు

**- పీఠాధిపతులు శంకర్ స్వామి శాంతా ఆనంద**



అల్లాదుర్గం ఏప్రిల్ 30 ( నిజం చెప్తా)అల్లాదుర్గం.. హిందూ సమాజంలో సాంఘిక అసమానతలు ఉండరాదని పీఠాధిపతులు శంకర్ స్వామి, శాంతానంద, దేవగిరి మహారాజు లు అన్నారు.విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించు సామాజిక సామరస్యత యాత్ర బుధవారం అల్లాదుర్గంలో చేరింది.. వీరికి అల్లాదుర్గమం మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా వివిధ పీఠాధిపతులు శంకర్ స్వామి, శాంతానంద, దేవగిరి మహారాజ్ తదితరులు అల్లాదుర్గంలోని వివిధ దళితవాడలో తిరిగి, పూజలు నిర్వహించి, మంచినీళ్లు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇప్పటికీ ప్రస్తుతం హిందూ మతం ప్రపంచంలో అల్పసంఖ్యాక వర్గానికి చేరిందని దీనికి కారణం హిందూమతంలో అంటరానితనం, సాంఘిక అసమానతలు పాటించడం అన్నారు. దీంతో హిందూమతంలో ఐక్యత కోల్పోతుందని, ఇది భవిష్యత్తులో హిందూ మతానికి చాలా ప్రమాదకారిగా మారుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా హిందువులందరూ సమానమని తెలుసుకోవాలని %ఎ%కులాల వారిగా ఎవరి పని వారు చేసుకున్న కూడా సాంఘికంగా అందర్నీ సమాన దృష్టితో చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మం, సాయిలు, కృష్ణ, తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా జంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 30నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి లో సీఎంఆర్ ఎఫ్ చెక్కు ను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద మోహన్ రెడ్డి నర్సింగ్ రావు పల్లి కి చెందిన గని సాయవ్వ భర్త రాజయ్య వీరికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు చెక్కును వచ్చినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నింట్లో అగ్రగామిగా నిలిపేందుకు ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు మరియు ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆర్ల అభిషేక్ సుబ్బురి కాషారం గోగుల రాజు మత్తమాల అంజయ్య సుబ్బురి నారాయణ సీనియర్ మేటి రాజు మస్కూరి దుర్గయ్య కురుమ మల్లయ్య మీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- తాసిల్దార్ మల్లయ్య**



అల్లాదుర్గం ఏప్రిల్ 30 (నిజం చెప్తాం ) వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి లు అన్నారు. మండలంలోని సీతానగర్ తో పాటు అల్లాదుర్గంలో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని , రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, శ్రీశైలం ,ఏపిఎం నాగరాజు, సిసి సతీష్ రైతులు, తదితరులు ఉన్నారు.

## పది లో ఉత్తమ ఫలితాలు..

**- పదవ తరగతి ఫలితాలాల్లో సత్తా చాటిన మండల విద్యార్థులు**
**- 408 గాను 405 విద్యార్థులు పాస్**
**- మండల టాపర్ గా నిలిచినా కళ్యాణి**
**- కేజీవీబీ లింగి టాపర్ గా శైలజ**



విద్యార్థి శైలజ ఉత్తమ మార్కులతో టాపర్ గా నిలించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్థులు అభినందించారు.

తలమడుగు ఏప్రిల్ 30( నిజం చెపుతాం ప్రతినిధి ): నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో తలమడుగు మండల విద్యార్థులు ఉత్తమైన ప్రతిభ కనబర్చారు. 408 విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 405 విద్యార్థులు పాస్ అయ్యారు దాదాపుగా మండలం లో గల అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలోని పదవ విద్యార్థులు పాస్ అయ్యారు మండలం మొత్తం లో కేవలం 3 విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయ్యారు తలమడుగు మండలం టాపర్ గా జడ్పీ హెచ్ యస్ తలమడుగు విద్యార్థి మెస్రం కళ్యాణి కస్తూర్బా గాంధీ లింగి టాపర్

## పది ఫలితాలలో గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థుల విజయభేరి




హుజూర్ నగర్,ఏప్రిల్30,(నిజం చెపుతాం) పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విజయ బేరి మోగించారని చైర్మన్ తుమ్మ లూర్దు సరితమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన జయ ఆదిత్య 582,అక్షర 581,ఎస్ కె తోసిఫ్ 580 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 570 కి పైగా 14 మంది, 500 కు పైగా 122 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు170 మందికి గాను 170 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు.అనంతరం మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు ప్రిన్సిపల్ రాజారెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కూలిపోవడం బీఆర్ఎస్ వైఫల్యం



**- కాళేశ్వరం రుణాల కోసం తెలంగాణ ఏటా 16,000 కోట్ల రూపాయల వడ్డీని చెల్లిస్తోంది**
**- మూడు బ్యారేజీల నిర్మాణాత్మక పతనాన్ని ఎన్డీఎస్ఏ ధృవీకరించింది**

నిజం చెపుతాం న్యూస్ పాలేరు , ఏప్రిల్ 30 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గ ప్రతినిధి)కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహిస్తుంది.ఇది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మానవ నిర్మిత అతిపెద్ద విపత్తు మరియు భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం వల్ల సంభవించిన అత్యంత ఖరీదైన ఇంజనీరింగ్ వైఫల్యం.ఈ లోపభూయిష్ట ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న అధిక ధర రుణాలపై వడ్డీ, వాయిదాల కోసం తెలంగాణ ప్రస్తుతం ఏటా 16,000 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది.ఈ రోజు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తుది నివేదికను సచివాలయంలో విడుదల చేశారు.ఈ పరిశోధనలు మూడు బ్యారేజీలు-మేడిగడ్డ, అన్నారం మరియు సుండిల్లల నిర్మాణాత్మక పతనాన్ని ధృవీకరించాయి మరియు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో మునుపటి పాలన యొక్క అసమర్థత, నిర్లక్ష్యం మరియు ఉద్దేశపూర్వక దుర్వినియోగాన్ని బహిర్గతం చేశాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్ శాస్త్రీయ సూత్రాలపై ఆధారపడలేదు, కానీ అబద్ధాలు, ప్రచారం మరియు తప్పుడు ప్రచారం యొక్క ప్రచారం మీద ఆధారపడింది.అసలు ప్రణాళిక డా. బి. ఆర్. అని నేను ప్రజలకు గుర్తు చేయాలనుకుంటున్నాను. తుమ్మడిహట్టి వద్ద అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్, దీని కోసం అప్పటి తెరాస ప్రభుత్వం కూడా జాతీయ ప్రాజెక్ట్ హోదాను కోరింది.అయితే, కేసీఆర్ దానిని వదిలేసి, రెండు ప్రాజెక్టులు పూర్తవుతాయని అబద్ధపు హామీ ఇచ్చి, కాళేశ్వరం ప్రారంభించడానికి ప్రతిదీ రీఇంజినీరింగ్ చేసి రీడిజైన్ చేశారు.స్థిరమైన ప్రణాళికకు బదులుగా, మునుపటి పాలన అధిక వడ్డీ రుణాల ద్వారా నిధులు సమకూర్చిన సత్వర అమలును ఎంచుకుంది, ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు సంభవించాయి. మూడు బ్యారేజీలు నిర్మాణాత్మకంగా కూలిపోయాయి.వాస్తవాలను నమోదు చేయడానికి మరియు ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును ఎలా దుర్వినియోగం చేశారో చూపించడానికి నేను ఈ ప్రెజెంటేషన్ ఇస్తున్నానుచట్టపరమైన ఆదేశాలను ఉల్లంఘిస్తూ, భద్రతా నియమావళిని విస్మరించారని, బోర్ హోల్ పరిశోధనలు సరిపోవని, నిర్వహణ రికార్డులు లేవని ఎన్. డి. ఎస్. ఏ. నివేదిక ధృవీకరించింది.2019 లోనే సీపేజ్ మరియు నష్టం యొక్క సంకేతాలు గుర్తించబడ్డాయి, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని విస్మరించింది.ఈ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల తెలంగాణకు వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లింది.కాళేశ్వరం కూలిపోవడం సహజ విషాదం కాదు.ఇది బీఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారహితమైన నిర్ణయాల ప్రత్యక్ష ఫలితం.ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవితాలకు తీవ్ర దెబ్బ తగిలింది.ఈ విఫలమైన ప్రాజెక్టుకు రుణ చెల్లింపుల కోసం తెలంగాణ ప్రతి సంవత్సరం 16,000 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది.ఇది రాజకీయ కుట్రల వల్ల కోల్పోయిన ప్రజా డబ్బు.దెబ్బతిన్న నిర్మాణాల అత్యవసర స్థిరీకరణ, మరమ్మత్తు మరియు పునరావాసం కోసం ఎన్. డి. ఎస్. ఏ. నివేదిక సిఫార్సు చేసింది, నిపుణులచే నడపబడే సాంకేతిక జోక్యం అవసరం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని నేను హామీ ఇస్తున్నాను.క్యాబినెట్ చర్చల తర్వాత అన్ని నిర్ణయాలు తీసుకోబడతాయి.చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ విపత్తుకు దారితీసిన ఆదేశాలు ఇచ్చిన వారు జవాబుదారీగా ఉంటారు.బీఆర్ఎస్ పాలన తెలంగాణకు ఎలా ద్రోహం చేసిందనే దానిపై పౌరులకు అవగాహన కల్పించడానికి ప్రజా అవగాహన ప్రచారం నిర్వహించనున్నారు.ఇది రాజకీయం కాదు.ఇది ప్రజా మౌలిక సదుపాయాల యొక్క అరుదైన మరియు స్థూల వైఫల్యం.ఇప్పటికే ఒక న్యాయ కమిషన్ను ఏర్పాటు చేసి, ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటారు.ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకరన్, జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, లోక్సభ ఎంపీ బలరామ్ నాయక్, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.